క్లుప్తంగా

పోచంపల్లి కవులకు కీర్తి పద్మాల పురస్కారం

భూదాన్‌పోచంపల్లి : అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ×చేనేత–కళ× అనే అంశంపై శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళనంలో భూదాన్‌పోచంపల్లికి చెందిన కవులు గజ్జెల రామకృష్ణ, వడ్డేపల్లి రాజేశ్వర్ సత్తా చాటారు. కవితలు వినిపించి ఆకట్టుకున్నారు. వీరికి నిర్వాహకులు కీర్తి పద్మాల పురస్కారాలు ప్రదానం చేశారు. ప్రశంసాపత్రం, మెమెంటో అందజేసి సత్కరించారు.

సీఎంతో కేంద్రానికి లేఖ రాయించాలి


మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డితో కేంద్రానికి లేఖ రాయించాలని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం భువనగిరిలోని రహదారి బంగ్లాలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రానికి సీఎం లేఖ రాస్తే రాష్ట్ర ప్రజాప్రతినిధుల బాధ్యత నెరవేర్చినట్లు అవుతుందన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రీజినల్ రింగ్ రోడ్డు భూనిర్వాసితుల సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

గుండాల : మండలంలోని పాచిల్ల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఎండీ.అవేర్ రెహమాన్ చిస్తి, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విమలావెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి గౌడ్, అత్తి సత్తయ్య, వెంకన్న, యాదయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శోభారాణి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శంకరయ్య పాల్గొన్నారు.

సెమినార్‌ను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి, భూ చట్టాలు అనే అంశంపై ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐలు ఆధ్వర్యంలో నిర్వహించనున్న సెమినార్‌ను జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెమినార్‌కు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు కుక్క దువ్వసోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, సీసా శ్రీనివాస్ చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ నేహాల్ పాల్గొన్నారు.

పోలీస్ పహారాలో గ్రామసభలు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన గ్రామ, వార్డు సభలు పోలీస్ పహారాలో జరిగాయని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

సమావేశంలో గడ్డం చంద్రం, ఆరె శ్రీధర్, కొన్యాల నర్సింహరెడ్డి, వాసం రమేష్, కర్రె శేఖర్, శ్రీధర్, రాజు, కార్తీక్ తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మోత్కూరు : ఇటీవల మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు కుటుంబ సభ్యులను కోల్పోయి తీవ్ర గాయాలతో బయటపడిన మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన శ్యాంశెట్టి కృష్ణమూర్తిని శుక్రవారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, ఎర్రబెల్లి మల్లమ్మ, లెంకల సుజాత, మండల నాయకులు గుండగోని రామచంద్రు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, లెంకల వేణు, మెంట నగేష్ పాల్గొన్నారు.

మరమ్మతులు చేయించాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని టీచర్స్ కాలనీలో లీకవుతున్న కృష్ణా వాటర్ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీ బైపాస్ పక్కన ఉన్న కృష్ణ వాటర్ పైప్ లైన్ లీకేజీని, అండర్ పాస్‌ను పరిశీలించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, నాయకులు చింతల శివ, ఈర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మేసిన మంచు దుప్పటి

భువనగిరిటౌన్/చౌటుప్పల్ /చౌటుప్పల్ రూరల్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పొగమంచు కమ్మేసింది. చౌటుప్పల్ మండల పరిధిలో హైదరాబాద్ –విజయవాడ జాతీయ రహదారి పొగమంచుతో నిండిపోయింది. దీంతో రోడ్డు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 9గంటల వరకు వాహనదారులు వాహనాల లైట్లు వేసుకుని ప్రయాణించారు. మరికొంత మంది డ్రైవర్లు ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక వాహనాలను రహదారి పక్కన నిలిపారు. మంచు కారణంగా రోజువారి కార్యకలాపాలు నిర్వహించుకునే వృత్తిదారులు, ఉద్యోగస్తులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. జిల్లా కేంద్రంలో పొద్దున్నే మంచు..మధ్యాహ్నం ఎండ..రాత్రయితే చలి ఉంటుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఉదయం వేళ లైట్లు వేసుకొని వెళ్తున్న వాహనాలు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పారుపల్లి, తుక్కాపురం, టి.రేపాక, సారగండ్లగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన గ్రామ సభలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొని మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రతి నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేస్తామన్నారు. గ్రామ సభలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ప్రతేకాధికారి రాజారామ్, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, ఎంపీడీఓ రాములు నాయక్, తహసిల్దార్ రవికుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, ఏఓ అపర్ణ, ఏపీఎం రమేష్, ఏపీఎం పక్కీరయ్య, ఏఈఓ మనీష పాల్గొన్నారు. పారుపల్లిలో నూతన రేషన్ కార్డు కోసం 140 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 30 మంది పేర్లు మాత్రమే ఎంపిక జాబితాలో ఉండడంపై గ్రామస్తులు ఆందోళన చేశారు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వ్యక్తికి, అమెరికా లో ఉన్న వ్యక్తి పేరు రావడంపై వాగ్వాదం చేశారు.

గుండాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం మండలంలోని వంగాల, పాచిల్ల, గుండాల,మాసాన్‌పల్లి, గంగాపురంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మండల కేంద్రంలో వడ్డెర సంఘం, గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. నూనెగూడెంలో కల్లర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వి.హనుమంతరావు, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ.అవేర్ ఉర్ రెహమాన్ చిస్తి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శంకరయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రామన్నపేట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లో జరిగిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఈనెల 26న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ పథకాలను ప్రారంభిస్తుందని తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్నటువంటి సాగునీటి కాలువల పూర్తికోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చే సిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవ రెడ్డి, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఆశిష్ రాఘవ, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గాలయ్య, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గోదాసు శిరీషాపృద్వీరాజ్, ఎండీ రెహాన్, వనం చంద్రశేఖర్, పున్న నారసింహ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఎండీ అక్రం విస్తరణాధికారి వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని ఆకుతోటబావి తండా, బండసోమారం, నమాత్‌పల్లి, వడపర్తి గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక, పటేల్ గుడెం, శారాజీపేట, తూర్పుగుడెం గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయని ప్రజలు


ఆత్మకూరు(ఎం) గ్రామ సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

అధికారులతో వాగ్వాదానికి దిగారు. కొలనుపాకలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. గ్రామ సభల్లో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, ఎంపీఓ అనురాధ, కార్యదర్శి రామకృష్ణ, మాజి సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని యర్రబెల్లితండా, జైనపల్లి, సీలతండా, మీదితండా, రావిపహాడ్, రాముని గుండ్లతండా, మక్తా అనంతారం గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలను నిర్వహించారు. జైనపల్లి, నామునిగుండ్లతండా గ్రామ సభల్లో పలువురు అధికారులతో వాగ్వాదానికి దిగారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల, చీకటిమామిడి, బొమ్మలరామారం, నాయకుని తండా, మైసిరెడ్డిపల్లి, బండకాడిపల్లి, కాండ్లకుంటతండా గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని మర్యాల గ్రామ సభలో అర్హుల పేర్లు జాబితాలో రాలేదని పలువురు అధికారులను నిలదీశారు. ఎస్ఐ శ్రీశైలం జోక్యం చేసుకుని సర్ది చెప్పి గ్రామసభ సజావుగా సాగేలా చూశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జ్యోతి కుమార్, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీ ఓ శ్రీ మాలిని, ఏపీఓ శ్రీ లక్ష్మి, ఏవో దుర్గేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని వర్టూర్, దిలావర్ పూర్, సికింద్రనగర్, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. అర్హుల పేర్లు జాబితాలో రాలేదని ప్రజలు అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో డీటీ జయమ్మ, రమాదేవి, చంద్రశేఖర్, ప్రదీప్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లి, కుర్రారం, రాజాపేట గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. రాజాపేట గ్రామసభలో ప్రకటించిన జాబితాల్లో అనర్హుల పేర్లు ఉన్నాయని ప్రజలు గొడవకు దిగారు. గ్రామ సభల్లో ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్, వేములకొండ, వెల్వర్తి, పహిల్వాన్ పురం గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఆరూర్ గ్రామ సభలో అర్హుల జాబితాలో పేర్లు రాలేదని అధికారులను నిలదీశారు.కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఏపీఓ కేథారీశ్వర్, ఆర్ఐలు మనోహర్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మైలార్‌గూడెం, దాతర్‌పల్లి, రాళ్లజనగాం, జంగంపల్లి, లప్పానాయక్ తండా గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. మైలార్‌గూడెం గ్రామ సభలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాలో అర్హుల పేర్లు లేవని పలువురు ప్రశ్నించారు. దాతర్‌పల్లిలో అనర్హులకు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీఓ సలీం, ఏఓ సుధారాణి, డీటీ నర్సింహారావు, ఆర్ఐలు విజయసిం


రామన్నపేట : మాట్లాడుతున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే వీరేశం

హారెడ్డి, శ్రీకాంత్, ఏఈఓలు ప్రణయ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, దేశ్‌ముఖి, పిలాయిపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. భీమనపల్లి గ్రామ సభలో ముసాయిదా జాబితాలోని అనర్హులను తొలగించి, అర్హులకు పథకాలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామ సభల్లో ఎంపీడీఓ భాస్కర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ వెంకటరెడ్డి, ఏఓ శైలజ, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, నాగభూషణం, తోట శ్రీనివాస్, అనిరెడ్డి జగన్ రెడ్డి, ఉప్పునూతుల వెంకటేశం, వారాల రాంచంద్రారెడ్డి, పానుగంటి లింగస్వామి, శ్రీశైలం, రాజేశ్వర్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 9, 13 వార్డుల్లో శుక్రవారం వార్డు సభలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కమీషనర్ వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు దారెడ్డి వేణు, కొంగరి కృష్ణ, భోగ భానుమతివిష్ణు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం, డి.నాగారం, దండుమల్కాపురం, పంతంగి గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. దండుమల్కాపురంలో అర్హుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంతంగి గ్రామంలో తహసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతుండగా పలువురు గ్రామస్తులు ప్రసంగాన్ని అడ్డుకున్నారు. గ్రామ సభల వద్ద సీఐ మన్మధకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, డీటీ సిద్దార్థ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభ రసాభాసాగా మారింది. జాబితాలో తమ పేర్లు లేవని అధికారులతో పలువురు వాగ్వాదానికి దిగారు. రాగిబావి గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ డి.రాంప్రసాద్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఆయా గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, ఎంపీడీఓ డి.బాలాజి, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఏఓ వడ్డేమాన్ కీర్తి, గిర్దవార్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ మంగులాల్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గంగాధర్ అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 10, 11, 12వ వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన వార్డు సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆవుల మమత సాయి, తాళ్లపల్లి నాగరాజు, బబ్బూరి మౌనిక శ్రీధర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని ధర్మారం ,జానకీపురం, అజింపేట గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభల్లో తహసీల్దార్ శేష గిరిరావు, ఏఓ పాండురంగాచారి, ఎంపీఓ ప్రేమలత, ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 11, 12, 13, 15, 18 వార్డుల్లో శుక్రవారం వార్డు సభలు నిర్వహించారు. వార్డు సభల్లో మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహా రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : అధికారులతో వాగ్వాదం చేస్తున్న ప్రజలు


వలిగొండ : ఆరూర్‌లో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

ప్రతిభను వెలికితీసేందుకే క్రీడోత్సవాలు

మోత్కూరు : గ్రామీణ, పట్టణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే రాష్ట్రస్థాయి క్రీడా సాంస్కృతికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. మోత్కూరులో వచ్చే నెల 8, 9, 10 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతికోత్సవాల ప్రచార కర పత్రాలను శుక్రవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు


కర పత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్

ముద్దం జయశ్రీ, కురుమిల్ల ప్రమీల, నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, బద్దం నాగార్జున్‌రెడ్డి, రాచకొండ బాలరాజు, మందుల సురేష్, మెంట నగేష్, మెంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : దావోస్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రూ.1.78లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టె సంతోష్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, నాయకులు జినుకల ప్రభాకర్, ఎండీ నాజర్, వనం చంద్రశేఖర్, పున్న అమరేందర్, కల్లూరి శివ, గురుకు శివ, పల్లపు రవి, నోముల ప్రవీన్, రుద్రాల విక్కిసాయి, మహ్మద్ అజార్, లవనం సాయి, అంబాల మహేష్, సుర్వి సతీష్, యశ్వంత్, సందీప్, మత్స్యగిరి, సుర్వి నవీన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి : ఎంపీ చామల


మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీ చామల, ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మదర్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్న 1500 మంది మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్ సంధ్యారెడ్డి పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి

రామన్నపేట శివారులో అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయకుండా చూడాలని పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు శుక్రవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్, మేక అశోక్‌రెడ్డి, ఊట్కూరి నర్సింహ, మీర్జా ఫజల్‌బేగ్, బొడ్డుపల్లి వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, కందుల హన్మంత్, మునుకుంట్ల లెనిన్ గొరిగె సోములు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఫక్కీర్ కొండల్‌రెడ్డి సౌజన్యంతో శుక్రవారం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జ్ఞానప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు

యాదగిరిగుట్ట రూరల్: ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని క్లినాక్సీ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ సీఈ ఓ వేమవరపు సతీష్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఫార్మసీ విద్య ప్రాముఖ్యత, క్లినికల్ ట్రయల్స్, డేటా మేనేజ్‌మెంట్, ఉద్యోగ ఉపాధి అవకాశాలు అనే అంశాలపైన శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లినాక్సీ ప్రతినిధులు డాక్టర్ కె.రమాకాంత్, రవితేజ, కళాశాల చైర్మన్ అనిత, సెక్రటరీ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే. హేమామాలిని, డా.మత్స్యగిరి, ఏఓ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతే ముఖ్యం

యాదగిరిగుట్ట : ప్రయాణికుల భద్రతే ముఖ్యమని, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఏఎంవీఐలు హర్షవర్ధన్‌రెడ్డి, ప్రణీత్‌రెడ్డి డ్రైవర్లకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సావాలను పురస్కరించుకొని శుక్రవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో నిర్వహించిన డ్రైవర్స్ డేలో వారు పాల్గొని మాట్లాడారు.యాదగిరిగుట్ట డిపోలో ప్రమాద రహిత డ్రైవర్లుగా గుర్తింపు పొందిన ఎస్‌డీ రషీద్, ఎస్‌బిరెడ్డి, రమేష్‌ను డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, ముత్యాలు, మనోజ్ కుమార్, జాకబ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

యాదగిరిగుట్ట: పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ యలగొండ కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ భిక్షపతి, మహేందర్, కృష్ణ, కాశీ, హనుమంతు, పాఠశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

వలిగొండ : బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరూరులో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పడమటి మమత నరేందర్ రెడ్డి , ఆకుల వెంకన్న, కోడితాల నాగరాజు, ఓరుగంటి స్వామి,మర్రి వెంకటేష్, శ్రీనివాసరెడ్డి, నాగేష్, శ్రీనివాస్, అజిత్ , జింకల కృష్ణ, పాండాల శ్రీను, చిట్టేడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో గల అక్రమ కట్టడాలు, లే అవుట్‌లపై చర్య తీసుకోవాలని కోరుతూ కౌన్సిలర్ పంగరెక్కల స్వామి శుక్రవారం సీడీఎంఏ శ్రీదేవి, డీటీసీపీ దేవేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొలుపుల కమలాకర్ తదితరులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఆలేరు రూరల్ : ఆలేరు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా ఎస్. అజయ్ కుమార్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కె.లక్ష్మి బదిలీపై వెళ్లారు.

విజ్ఞాన సదస్సు ఏర్పాట్ల పరిశీలన

చౌటుప్పల్ : మహాత్మాగాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సుకు ఏర్పాట్లను శుక్రవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి స్థానిక ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబీ.కృష్ణారావు, ‌గ ప్రభాకర్, వెన్‌రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత, వనం మమత, బొబ్బిళ్ల సంధ్య, నీరజ, రాజపేట శ్రీలత, జయశ్రీ, రూన్సీ, స్వప్న, రజిత పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

ఆలేరురూరల్ : ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర, ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూకంటి రవీందర్, కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సమంతారెడ్డి, పూల నగయ్య, పేరపు రాములు, రాములు, అధ్యాపకులు రవీందర్, అంతయ్య, పరుశరాములు, రాము, జితేందర్‌రెడ్డి, అబ్బాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు బ్యాగ్, టై బెల్ట్, షూలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు


భువనగిరి : విద్యార్థినులకు బ్యాగ్, టై బెల్ట్ అందజేస్తున్న ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి

ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్ హెచ్ఎం మేడి భాస్కర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చిన్నగారి స్వప్న, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు శోభారాణి, రామకృష్ణారెడ్డి, భాను, మురళీ, సామాజిక కార్యకర్తలు అంజయ్య, వినోద్, వెంకటేష్, బాలేశ్వర్, కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

చౌటుప్పల్ : పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, కేరళ రాష్ట్రంలో మాదిరిగా రేషన్ దుకాణాల్లో 14రకాల సరుకులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ ఐద్వా మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, పట్టణ అధ్యక్షురాలు చింతకింది శారద, నాయకురాళ్లు జయమ్మ, అండాలు, సుజాత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూఇయర్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించి న క్యాలెండర్, డైరీని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గడసంతల మధుసుదన్, మంద సోమరాజు, వేణుగోపాల్, రాములు, జోసెఫ్, శ్రీనివాస్, కాంతారావు, సుదర్శన్, చామల శ్రీధర్, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుందారపు కృష్ణా చారి, జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ ఉపేంద్ర చారి, జిల్లా ప్రధాన


ఆలేరురూరల్ : కొలనుపాక జెడ్పీ హైస్కూలలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కార్యదర్శి వెల్దుర్తి వేణుగోపాల్ పట్టణ మనుమయ సంఘం అధ్యక్షుడు నరేంద్ర చారి, స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ల లోడ్‌తో వెళ్తున్న లారీని ఢీకొట్టిన బొలెరో

చౌటుప్పల్ రూరల్: గ్యాస్ సిలిండర్ లోడ్‌తో వెళ్తున్న లారీని బొలెరో వాహనం ఢీకొట్టిన సంఘటన చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామ స్టేజీ వద్ద శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొయ్యలగూడెం గ్రామ పరిధిలో ఉన్న గ్యాస్ గోదామ్‌కు హైదరాబాద్ నుంఛి గ్యాస్ సిలిండర్లతో వస్తున్న లారీ ధర్మాజీగూడెం వద్ద కొయ్యలగూడెం వైపు యూ టర్న్ తీసుకుంటుండగా హైదాబాద్ నుంచి శ్రీకాకుళం కు క్యారెట్ లోడ్‌తో వెళ్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. బొలేరో వాహనం ముందు భాగం లారీ వెనక భాగంలో ఇరుక్కుపోయింది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ కావడంతో సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు.